# డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ శాంతికి భంగం

- అమెరికాకు మోదీ ప్రభుత్వం దాసోహం
- కమ్యూనిస్టు పార్టీలకు ప్రపంచ శాంతే శాశ్వత ఎజెండా
- సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి



**విశ్వంభర,హైదరాబాద్:** జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని ప్రభుత్వం అలీనోద్యమానికి నాయకత్వం వహించి, ప్రపంచ శాంతికి కృషి చేయగా, ప్రస్తుత మోదీ ప్రభుత్వం మాత్రం అమెరికాకు దాసోహమైందని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంఎల్ పల్లా వెంకట రెడ్డి విమర్శించారు. ప్రపంచంలోని ఖనిజ సంపద, చమురు నిక్షేపాలపై అధిపత్యం కోసమే అమెరికా సామ్రాజ్యవాదం యుద్ధాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీలకు ప్రపంచ శాంతే శాశ్వత ఎజెండా అని ఆయన ఉద్ఘాటించారు. హైదరాబాద్ మగ్దూంభవన్ శనివారం అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఐప్సో) రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్ రచించిన 'ప్రపంచ శాంతి కోసం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం' అనే పుస్తక పరిచయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించగా, పల్లా వెంకట్ రెడ్డితో పాటు మాజీ ఎంఎల్ ఐప్సో జాతీయ నాయకులు కె. యాదవ రెడ్డి, ఐప్సో నాయకులు ఓబేదుల్లా కోత్వాల్, డాక్టర్ డి.సుధాకర్, పి.ప్రేమ్ పావని హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ రెండు ప్రపంచ యుద్ధాలతో అనేక దేశాలు తీవ్రమైన సంక్షోభాల్లో కూరుకపోయాయని అన్నారు. సోవియేట్ యూనియన్ నేతృత్వంలో సోషలిస్ట్ శిబిరం ఉండటం వల్లనే మూడవ ప్రపంచ యుద్ధం రాలేదన్నారు. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక ప్రపంచ శాంతికి భగం వాటిల్లిందన్నారు. ఇరాన్ ఇజ్రాయిల్, అమెరికాలు యుద్ధం చేస్తున్నాయని అన్నారు. ఇరాన్ కూడా సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నదని తెలిపారు. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు చేయడంతో అమెరికాకు మద్ధతు ఇవ్వబోమని గల్ఫ్ దేశాలు ప్రకటించాయన్నారు. ఇరాన్ సమర్ధించే వారు జోక్యం చేసుకుంటే మూడవ ప్రపంచ యుద్ధం వస్తుందన్నారు. జవహర్ లాల్ నెహ్రూ అంతర్జాతీయంగా అలీనోద్యమాన్ని అమలు చేశారని, అప్పట్లో ప్రపంచ శాంతికి అలీనోద్యమం దోహదపడిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలతో ప్రపంచంలో ఆర్థిక మాద్యం వచ్చే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అనుతిస్తేనే రష్యా నుండి చమురు దిగుమతి చేసుకునేందుకు వేచిచూడటం మోదీ సర్కార్ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కెవిఎల్ 24 పుస్తకాలు రాయడం సాధారణ విషయం కాదన్నారు. ప్రపంచ శాంతి కోసం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం అనే పుస్తకం ప్రతిఒక్కరూ చదవాలన్నారు.

**అమెరికాను గడగడలాంచిన క్యూబా**

సోవియేట్ యూనియన్ శిబిరంలో ఉన్న క్యూబా అమెరికాను గడగడలాడించిందని, క్యూబాను అమెరికా ఏమిచేయలేకపోయిందని పల్లా వెంకట రెడ్డి చెప్పారు. క్యూబా అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోబోమని, దండయాత్ర చేయబోమని అమెరికా ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు. కరోనా సమయంలో క్యూబా ప్రపంచ దేశాలకు వైద్యులను, మెడికల్ సిబ్బందిని పంపించి, వైద్యం సహాయం అందించిందని తెలిపారు.

**ఒక ఏడాది యుద్ధం ఖర్చుతో 200 ఏళ్లకు విద్య, వైద్యం వస్తుంది : యాదవ రెడ్డి**

యాదవ రెడ్డి మాట్లాడుతూ ఒక ఏడాది యుద్ధానికి అయ్యే వ్యయంతో 200 ఏళ్లకు సరిపడే విద్య, వైద్యం ఉచితంగా అందించవచ్చని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది మూడవ ప్రపంచ యుద్ధమే అన్నారు. యుద్ధాలను నివారించి, ఆయుధాలకు వ్యయం చేసే డబ్బుతో ప్రజల సంక్షేమానికి వినియోగించాలని కోరారు. శాంతి కోసం ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ పోరాడుతున్నదన్నారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకమైతే పేదలకు మేలు జరుగుతుందన్నారు. కెవిఎల్ శాంతి సంఘానికి విశేష సేవలు అందిస్తున్నారని అభినందించారు.

**కెవిఎల్ రచనలు స్ఫూర్తిదాయకం : డాక్టర్ డి.సుధాకర్**

డాక్టర్ డి.సుధాకర్ మాట్లాడుతూ కెవిఎల్ రచనలు సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. కెవిఎల్ రాసిన పుస్తకాలను క్యూబాలో ఆవిష్కరించామని గుర్తు చేశారు. ఐప్సో చరిత్రను కూడా పుస్తకంగా తీసుకొచ్చేందుకు కెవిఎల్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఉద్యమాలకు పుస్తకాలు ఉపయోగపడుతాయన్నారు. యుద్ధాలను నివారించాలని, వాటి కోసం అయ్యే వ్యయాన్ని పేదల విద్య, వైద్యం కోసం ఖర్చు చేయాలని కోరారు. జెండాలు, ఎజెండాలు పక్కన పెట్టి, శాంతి కోసం కృషి చేయాలన్నారు. ప్రస్తుత మోదీ ప్రభుత్వం ఇరుగుపొరుగు దేశాలతో వైరం తెచ్చిందన్నారు. యుద్ధోన్మాదంతో రగిలిపోయే ఇజ్రాయిల్ మాత్రం స్నేహంప్రహం వ్యక్తం చేశారు.

**పుస్తకాలు సమాజానికి అందించడం గొప్ప విషయం : ఒబెదుల్లా కోత్వాల్**

ఓబెదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ కెవిఎల్ శాంతి సంఘంలో సభ్యత్వం నుంచి నిర్మాణం వరకు పట్టుదలగా కృషి చేస్తారన్నారు. పుస్తకాలు రాయడం ద్వారా యువతకు మార్గదర్శిగా పనిచేస్తారన్నారు. అనేక రంగాలలో సేవలు అందిస్తూనే పుస్తకాలు రాసి, సమాజానికి అందించడం గొప్ప విషయమన్నారు.

**అమెరికాకు ఊడిగం చేస్తున్న మోదీ ప్రభుత్వం : ప్రేమ్ పావని**

ప్రేమ్ పావని మాట్లాడుతూ గతంలో అలీనోద్యమానికి నాయకత్వం వహించిన భారతదేశం మూడవ ప్రపంచ యుద్ధాన్ని నివారించిందన్నారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం అమెరికాకు ఊడిగం చేస్తూ, అమెరికా, ఇరాన్ యుద్ధం విషయంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అమెరికా ఇరాన్ యుద్ధం ఆపేందుకు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదన్నారు. కార్యక్రమంలో ఐప్సో ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కాచం సత్యనారాయణ, పడాల నళిని, రాంచంద్రా రెడ్డి, పోలగాని రవికిషోర్, అరసం నాయకులు రాపోలు సుదర్శన్, బొమ్మగాని నాగభూషణం, జీఎస్ రిటైర్డ్ అధికారి లక్ష్మయ్య, నాయకులు డి.జి.నరేంద్ర ప్రసాద్, కె.శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## 16 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

### నోటిఫికేషన్ జారీ

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మార్చి 16 నుంచి 30 వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బడ్జెట్ సమావేశాలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 16వ తేదీ ఉదయం 11.45 గంటలకు శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతాయి. ఈ సందర్భంగా అసెంబ్లీ హాల్‌లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**విశ్వంభర , సరూర్ నగర్ :** సరూర్నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా దినోత్సవ వేడుకలు కాలనీ రోడ్ నెంబర్ 3 లో గల కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సీనియర్ సిటిజన్ ని సన్మానించారు. అనంతరం కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ దినోత్సవ వేడుకలలో సరూర్నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి పాల్గొని మాట్లాడుతూ మహిళలు దేశం అభివృద్ధి చెందడంలో అన్ని రంగాల్లో ముందున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అనురాధ, ధనలక్ష్మి, అరుణ, వసంత, శ్రీదేవి, పద్మ, హేమలత, కుశల తో పాటు అధిక సంఖ్యలో మహిళలు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షల కిట్ అందజేత

**విశ్వంభర, మలక్ పేట్ :** ఈక్షణ ఫౌండేషన్ తరపున మలక్ పేట ప్రభుత్వ బాలికల అందుల పాఠశాల విద్యార్థినులకు ప్రభుత్వ బాలుర అందుల పాఠశాల దారుల్ షిఫా విద్యార్థులకు ప్రభుత్వ మూగ , చెవిటి పాఠశాల 1, 2 పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల కిట్ అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు మందడి వెంకట్ రెడ్డి ,సైదాబాద్ డిప్యూటీ ఐఓఎస్ రామ్మోహన్, సంస్థ ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి, సాయిబాబా, సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





నాగోల్‌లోని పీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు శ్రీహరి-ప్రవళికలను ఆశీర్వదించిన వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దినపత్రిక ఛైర్మన్ డా. కాచం సత్యనారాయణ, కాచం శ్రీనివాస్



## నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తా

### - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**విశ్వంభర, ఎల్బీనగర్ :** నియోజక వర్గ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఉంటాయి అని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ పరిధిలోని పద్మనగర్,న్యూ పద్మనగర్ కాలనీల నందు స్థానిక నాయకులు,అధికారులచే కలిసి పర్యటించి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చిన్నపాటి వర్షానికి మీ యొక్క చుట్టుపక్కల కాలనీలు జలమయమయ్యేవి అని గుర్తు చేశారు.మళ్ళీ అలాంటి పరిస్థితులు రావొద్దని దూరదృష్టితో ఆలోచించి ఎన్ని ఆటంకాలు వచ్చిన ఎస్.ఎన్.డీ.పీ.పనుల్లో భాగంగా బాక్స్ డ్రైన్స్,ట్రంక్ లైన్స్ నిర్మించి వరదనీటి సమస్యల నుంచి విముక్తి కలిగించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు.దాదాపు 95 శాతం బాక్స్ డ్రైన్స్ పనులు పూర్తి కావడం జరిగింది అని,అతి త్వరలోనే పూర్తి స్థాయిలో పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి అయిన తర్వాత మిగిలిపోయిన ప్రదేశంలో సీ.సీ. రోడ్లు వేయడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.అలాగే కొన్ని కాలనీల నందు సీ.సీ. కెమెరాలు,డ్రైన్స్ పనులు చేయాలని కోరిన నేపథ్యంలో దశలవారీగా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు శ్రీనివాస్,భవ్య,ఎలక్ట్రిసిటీ అధికారులు శ్రీనివాస్ , నాయకులు కృష్ణమాచారి, ఓరుగంటి వెంకటేష్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రవి , శ్రీనాద్, సదానంద్ రెడ్డి, మల్లేష్ , ఉమ మహేశ్వర్, చలమల యాదిరెడ్డి, సత్తి రెడ్డి, బొంబాయి, సురేందర్ రెడ్డి, రాజశేఖర్, రమాదేవి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఆవేర్ భగవతీపురంలో మహిళా దినోత్సవ వేడుకలు



**విశ్వంభర, కందుకూరు :** మహేశ్వరం నియోజకవర్గంలోని ఆవేర్ భగవతీపురంలో ఉన్న ఆవేర్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ - మాధవన్ జీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా అన్ని రంగాల లో రాణించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ యాజమాన్యం విద్యార్థులు, కందుకూరు మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, లక్ష్మీ నరసింహ రెడ్డి, సామ ప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సామ మహేంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ జాపాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలో రాజీ పడొద్దు : బొగ్గారపు శరత్ చంద్ర

**విశ్వంభర, ఎల్బీనగర్ :** సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతలో రాజీ పడొద్దు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గారపు శరత్ చంద్ర అన్నారు. శనివారం చైతన్యపురి డివిజన్ లోని ప్రభాత్ నగర్ కాలనీ, ఫణిగిరి కాలనీ లలో జరుగుతున్న సిసి రోడ్ నిర్మాణ పనులను కాలనీవాసులతో కలసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని.. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రకాష్, రాహుల్, కిరణ్, సంతోష్, వెంకటాచారి, కనకరాజు, ఆంజనేయులు, శ్రీహరి, పాశం శ్రీకాంత్, బంటీ, కాలనీవాసులు పాల్గొన్నారు.




# ఘనంగా శనీశ్వర్ ఆలయంలో శని పెయార్చి వేడుకలు

### లక్ష మందికి సోలిస్ హాస్పిటల్ అధినేత నందనంపాటి రామాంజనేయులు అన్నదానం

**విశ్వంభర, పాండిచ్చేరి :** శని పెయార్చి పండుగ తిరునల్లార్‌లోని అంగరంగ వైభవంగా జరిగింది. సాధారణంగా, శని ప్రతి రెండున్నర సంవత్సరాలకు ఒకసారి తన రాశి చక్రాన్ని మారుస్తాడు. కొన్నిసార్లు అతను కొన్ని రాశిచక్రాలలో 3 సంవత్సరాలు గడుపుతాడు. కానీ శనిదేవుడు 12 రాశిచక్రాల గుండా ప్రయాణించడానికి 30 సంవత్సరాల వరకు పడుతుంది.ఎంతో విశిష్టత కలిగిన ఈ యొక్క వేడుకలను తిలకించడానికి పెద్ద ఎత్తున వివిధ రాష్ట్రాల నుండి , విదేశాల నుండి శనీశ్వర ఆలయాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ ఆలయానికి చాల మహిమ గల ఆలయంగా పేరు గాంచింది. ఈ ఆలయాన్ని సందర్శించిన వారికి ఎలాంటి సమస్యలు ఉన్న తొలిగిపోతాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమానికి సోలిస్ హాస్పిటల్ అధినేత నందనంపాటి రామాంజనేయులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. లక్ష మందికి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. పెద్దఎత్తున అన్నదానం కార్యక్రమంలో ప్రజలు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ , మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.









## గీత కార్మికులకు రావాల్సిన రూ.13 కోట్ల ఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేయాలి

- సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధరభిక్షం పేరు పెట్టాలి
- తెలంగాణ గీత పని వారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్



**విశ్వంభర, హైదరాబాద్ :** గీత కార్మికులకు రావాల్సిన రూ.13 కోట్ల ఎక్స్ వెంటనే విడుదల చేయాలని, సూర్యాపేట జిల్లాకు స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధపోరాట యోధులు బొమ్మగాని ధరభిక్షం పేరును పెట్టాలని తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత పనివారల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం శనివారం హైదరాబాద్ హిమాయత్ మగ్దూంభవన్ లో జరిగింది. 'ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమం పూర్తయ్యేలోగా రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న గీత కార్మికుల బకాయిలను చెల్లించాలి. 560 జీఓ ప్రకారం వన పెంపకానికి భూములు కేటాయించాలి. కార్మికులకు భద్రత కిట్లు అందించాలి. ఈ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోనట్లయితే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి గీత పనివారల సంఘం సంసిద్ధమవుతుంది' అని సమావేశం తీర్మానించింది. సమావేశంలో బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యలపై ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాల కలెక్టర్లకు విజ్ఞాపనపత్రాలు అందించడంతో పాటు రాష్ట్ర సదస్సును నిర్వహించి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, కానీ నేటికీ సమస్యలు పరిష్కారం కాకపోవడం అన్యాయమన్నారు. సమావేశంలో గీత పనివారల సంఘం ఉపాధ్యక్షులు కెవిఎల్, పబ్బు వీరస్వామి, ప్రధాన కార్యదర్శి డి.జి.సాయిలు గౌడ్, సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం, కార్యదర్శి మారగోని ప్రవీణ్ నాయకులు దూసరి శ్రీరాములు, బూడిగ సైదులు, యాదయ్య, నాగార్జున, సుధాకర్, శ్రీశైలం, టి.రాములు గౌడ్, డి.జి.నరేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**విశ్వంభర, చైతన్యపురి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు చైతన్యపురి పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా అధికారులను , సిబ్బందిని ఇన్స్పెక్టర్ సైదులు , డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గురు స్వామి ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. సన్మానం పొందిన వారిలో సిబ్బంది ఉమెన్ పోలీసు కానిస్టేబుల్ లు డి. మౌనిక, దుర్గ, చంద్రకళ, వజ్రమ్మ, మీనా కుమారి, భవాని, రమణ, సోని, ధరణి ఉన్నారు. ఈ సందర్భంగా కే. సైదులు మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థలో మహిళా సిబ్బంది కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. వృత్తిపరమైన బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సమాజ రక్షణలో మహిళా పోలీసులు చూపుతున్న నిబద్ధత గర్వకారణమని ఆయన ప్రశంసించారు. మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు భద్రయ్య, వెంకటయ్య, గోవర్ధన్, విక్రమ్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.